LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం

మార్చి 2016

## కంటి చూపు పరిరక్షణకు "హీమోఫీలియా" ను అదుపులో వుంచుకోవాలి



మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 25 ఏళ్ళ కృష్ణ మంచి కుటుంబానికి చెందిన వ్యక్తి. ఎం.బి.ఎ ఫైనాన్స్ పూర్తి చేసిన కృష్ణ బ్యాంకింగ్ రంగంలో వున్నత శిఖరాలకు చేరాలన్న తలంపుతో పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. అయితే దురదృష్ట వశాత్తూ ఆయన జీవితంలో జరిగిన ఒక సంఘటన కారణంగా కంటికి దెబ్బతగిలి చూపును కోల్పోయాడు. అ తరువాత తెలిసిందేమిటంటే జన్యుపరంగా సంక్రమించే ఒక వ్యాధికి ఆయన గరైవున్నాడని. అదే "హీమోఫీలియా". సహజంగా ఎవరికైనా దెబ్బ తగిలితే కాసేపు రక్త ప్రసరణ అయి ఆగిపోతుంది. కాని ఈ వ్యాధి సోకిన వారికి ఆరకంగా జరగదు. రక్త ప్రసరణ జరుగుతూనే వుంటుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు చికిత్స కోసం వచ్చిన కృష్ణను ఇక్కడి డాక్టర్ల బృందం పరీక్షించి ముందుగా " హీమోఫీలియా"ను అదుపులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని ఉచితంగా చేయాలని నిర్ణయించడం విశేషం. ఈ క్రమంలో తెరపైకి వచ్చిన డాక్టర్ అర్చన భార్గవ ఢిల్లీలోని హిమోఫీలియా సొసైటీ వారిని సంప్రదించి అత్యంత ఖరీదైన 8 ఇంజెక్షన్స్‌ను కృష్ణ కోసం ఉచితంగా తెప్పించారు. ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు ఆమె విశేషంగా కృషి చేశారు. అనంతరం డాక్టర్ పవన్‌కర్లాస్ పర్యవేక్షణలో వైద్య బృందం కృష్ణకు రోజుకు మధ్యాహ్నం, ఉదయం రెండు డోసులుగా ఏడు రోజులపాటు ఇంజెక్షన్లను ఇచ్చారు. ఇక అనంతర ప్రక్రియలో డాక్టర్ భూపేష్‌బగ్గా " హైఫీమా డ్రైనేజ్" శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. మొత్తం ఈప్రక్రియ అంతా ఒక "క్లాక్ వైజ్"గా జరిగిపోయింది. ఇప్పుడు చూపును కాపాడుకున్న కృష్ణ చేప్పేదేమిటంట్ "పూర్తిగా చూపు పోయిందనుకున్న నాకు ఇక్కడ వైద్య బృందం చూపును కాపాడ గలిగింది. వైద్య పరంగా మరికొన్ని సేవలు పొందాల్సి వుంది. అవి కూడా అందజేస్తామని ఎల్‌విపిఇఐ వారు హామీ ఇచ్చారంటూ అందరికి కృతజ్ఞతలు తెలిపారు ఆయన. ఇక బ్యాంకు పరీక్షలకు సన్నద్ధమవుతానని ఆనందం వ్యక్తం చేశారు.

## ఆకాశమే హద్దు – కిశోర్ బాబు విజయగాథ




అనారోగ్య సమస్య కారణంగా ఆరేళ్ళ వయసులోనే చూపును కోల్పోయాడు కిశోర్‌బాబు. ఈ కారణంగానే స్కూలు నుండి తీసివేయబడ్డాడు. ....... కొంతకాలం తరువాత........

కిశోర్‌బాబుకు ఇప్పుడు 24 ఏళ్ళు. ఆర్.బి.ఐ ద్వారా తెలంగాణా రాష్ట్రం నుండి ఎన్నికై హైదరాబాద్‌లోని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ చేస్తూ తన జీవితంలో విజయానందాన్ని ఆస్వాదిస్తున్నాడు. జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న కిశోర్‌బాబు ఈ స్థాయికి చేరుకోవడానికి చాలా శ్రమించారని చెప్పాలి. అయితే చిన్నప్పుడు స్కూలు నుండి తీసివేయబడ్డ కిశోర్‌బాబు కొంతమంది శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాతో హైదరాబాద్‌లోని ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ పునరావాస విభాగానికి చేరుకుని అక్కడి సుశిక్షతమైనటువంటి సిబ్బంది పర్యవేక్షణలో సాఫ్ట్ స్కిల్స్‌లో సాంకేతిక శిక్షణ పొందాడు. అదేవిధంగా చూపు పునరుద్ధరణకు సంబంధించి పునరావాస విభాగం సిబ్బంది పర్యవేక్షణలో తర్ఫీదు కూడా పొందాడు. అనంతరం ప్రత్యేక స్కూలులో తిరిగి చేరిన కిశోర్‌బాబు తదనంతరం బి.కాం., కూడా పూర్తి చేశాడు. అదేవిధంగా ఉద్యోగం చేస్తున్న రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అంతర్గత ఉన్నత పదవుల కోసం కూడా కిశోర్‌బాబు తర్ఫీదు అవుతున్నాడు. " ఎదగడానికి ఆకాశమే హద్దు అని చెప్పే కిశోర్‌బాబు "తమ వంటి వ్యక్తుల పట్ల ప్రజలు చూపించాల్సింది జాలి దయ కాదని, మేము పనిచేసే చోట మాకు అందరితోపాటు సమాన అవకాశాలు ఇవ్వాలని, మమ్ములను ప్రత్యేకంగా చూడవద్దని కోరాడు. చూపు మాంద్యంతో వున్నవారు న్యూనతా భావంతో వుండాల్సిన అవసరంలేదని, ఎల్‌విపిఇఐ లాంటి సంస్థ ఇటువంటి వారందరికి బంగారు భవిష్యత్తు కలిగించే కార్యక్రమాలు చేపడుతోందని, తల్లిదండ్రులు, విద్యార్థులు ఒకసారి సందర్శించి అక్కడి విషయాలను ఆకళింపు చేసుకోవాలని కోరాడు.

ఇదిలావుండగా, కిశోర్‌బాబు ఒక్క ఉద్యోగానికే పరిమితం కాకుండా కళలు, సాంస్క్రతిక కార్యక్రమాల పట్ల కూడా దృష్టి సారించి ఆ దిశగా కూడా విజయాలు సాధిస్తున్నాడు. "మ్యూజిక్ బ్యాండ్" ను స్థాపించి ఇటీవలే మన మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎపిజె. అబ్దుల్‌కలాంగారిఎదుట తన బృందంతో ప్రదర్శన చేసి అభినందనలు అందుకున్నాడు.

"నా పాప నెలలు నిండకుండానే జన్మించింది. పుట్టినప్పుడు ఆమె బరువు 800 గ్రాములు.ఈ క్రమంలో ఆమెను మూడునెలలపాటు వెంటిలేషన్‌లో వుంచడం జరిగింది. ఈ కారణంగా మా పాప రెండు కళ్ళకు సమస్య తలెత్తింది. దీంతో హైదరాబాద్‌లోని ఎల్‌విపిఇఐని సందర్శించి కాటరాక్ట్, ఆర్‌ఓపి చేయించుకోమని గైనకాలజిస్ట్‌గారు ఇచ్చిన సలహా మేరకు వచ్చాము. హైదరాబాద్‌లో మా పాపను పరీక్షించిన తరువాత డాక్టర్ సుభద్రా జలాలిగారు పాప రెండు కళ్ళల్లో " ఎవాస్టిన్" ఇంజక్షన్‌లు ఇచ్చారు. వైజాగ్ ఎల్‌విపిఇఐ వైద్యులు డాక్టర్ వీరేంద్రసచ్‌దేవగారు ఆర్‌ఓపి ట్రీట్‌మెంట్ కోసం కాటరాక్ట్ సర్జరీ చేశారు. అదేవిధంగా డాక్టర్ సుభద్రజలాలిగారు రెండు కళ్ళకు శస్త్ర చికిత్సలు చేసి మరలా తదుపరి పర్యవేక్షణ (రెగ్యులర్ చెకప్) కోసం వైజాగ్‌కు వెళ్ళమని సూచించారు. ఇప్పుడు నా కూతురు కాంటాక్ట్‌లెన్స్‌లను వినియోగిస్తోంది. ఆప్టమెట్రిస్ట్ రామ్‌కుమార్‌గారి సూచన మేరకు కాంటాక్ట్ లెన్స్‌లను వినియోగిస్తున్నాము. మా పాపకు చూపును తిరిగిపొందడానికి ఎంతో శ్రమించాము. అందుకు సహకరించిన ఎల్‌విపిఇఐ డాక్టర్ల బృందానికి, సిబ్బందికి కృతజ్ఞతలు.

అజయ్‌చౌబే

స్రిస్టికుమారి తండ్రి, 17, ఫిబ్రవరి 2016

